నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES

# బీజేపీ.. బీసీల వ్యతిరేకి

- ఆ పార్టీకి బిల్డప్ ఎక్కువ.. పని తక్కువ
- బీసీ మహిళకు టికెట్ ఇచ్చి గుంజుకోవడం అన్యాయం.?
- తుల ఉమ ఇంటి బిడ్డగా తిరిగి రావడం సంతోషం
- ఆమెకు సముచిత గౌరవం కల్పిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- హైదరాబాద్‌లో ఉమకు కండువా కప్పి ఆహ్వానించిన అమాత్యుడు
- కమలం పార్టీని నమ్మితే మిగిలేది ఏమీ ఉండదు : తుల ఉమ




హైదరాబాద్‌లో తుల ఉమకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

‘బీసీల వ్యతిరేకి బీజేపీ. ఆ పార్టీకి బిల్డప్ ఎక్కువ. పని తక్కువ. బీసీ మహిళకు టికెట్ ఇచ్చి గుంజుకోవడం, ఆఖరి నిమిషంలో బీఫాం మరొకరికి ఇచ్చి అవమానించడం చాలా బాధాకరం. సీనియర్ నాయకురాలు తుల ఉమక్కకు అన్యాయం జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో తుల ఉమను గులాబీ పార్టీలోకి ఆహ్వానించి, మాట్లాడారు. ఆమె మా ఇంటి బిడ్డగా తిరిగి రావడం సంతోషంగా ఉందన్నారు. ఆమెకు గతంలో ఉన్న హోదాకంటే మరింత సమున్నత హోదాను ఇచ్చి పార్టీ గౌరవించుకుంటుందని, అందుకు సంబంధించిన బాధ్యతను స్వయంగా తానే తీసుకుంటానని స్పష్టం చేశారు.

**- వేములవాడ/ కథలాపూర్, నవంబర్ 13**

..వివరాలు 10లో

## 13 నియోజకవర్గాలు..

# 31,80,821 మంది ఓటర్లు

Vote



- గత ఎన్నికలతో పోలిస్తే భారీగా పెరుగుదల
- కొత్తగా 3,93,272 మంది ఓటర్లు
- నెల రోజుల్లోనే 68,538 మంది నమోదు
- ఈ నెల పదో తేదీనే తుది జాబితా విడుదల
- పదకొండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికం

వివరాలు 2లో..



అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ తాజాగా తుది ఓటరు జాబితాను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోని పదమూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 31,80,821 ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. ఆ లెక్కన చూస్తే.. గత ఎన్నికకు, ఈ ఎన్నికకు భారీగా పెరుగుదల కనిపిస్తున్నది. 2018తో పోలిస్తే కొత్తగా 3.93 లక్షల పైచిలుకు ఓటర్లు నమోదు కాగా, గతంలో ఒక ఎన్నికకు మరో ఎన్నికకు మధ్య రెండు లక్షలకు మించి ఓటర్లు పెరిగిన దాఖలాలు లేవని స్పష్టమవుతున్నది. ఈసారి కరీంనగర్, రామగుండం మినహా మిగిలిన పదకొండు నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికంగా ఉన్నట్టు తేలింది. అయితే, తుది జాబితా రావడం, నామినేషన్ల పరిశీలన ముగియడంతో అంతటా రాజకీయ వేడి కనిపిస్తున్నది.

**- కరీంనగర్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# కాంగ్రెస్‌వి ఫేక్ హామీలు ఝూటా మాటలు



ధర్మపురి: ఆరెపల్లిలో మాట్లాడుతున్న ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ అహంకారానికి హద్దుల్లేవ్
- నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నడు
- ధర్మపురి సభలో చెప్పినవన్నీ అబద్ధాలే
- కాంగ్రెస్‌ను నమ్మితే మునుగుడే
- పనిచేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టంగట్టండి
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మపురి మండలంలోని నాలుగు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర

..వివరాలు 12లో

# స్థానికేతరుడు కావాలా..? స్థానికుడు కావాలా..?

- మీరే ఆలోచించుకోండి
- నేను ఈ మట్టిలో పుట్టిన బిడ్డను
- మీ వెన్నంటే ఉంటా
- ప్రతిపక్షాలవన్నీ అబద్ధాలే
- ఓటమి భయంతోనే ఆగమాగమైతున్నయి
- ఆశీర్వదించండి.. అండగా ఉంటా
- కోరుట్లలో కార్నర్ మీటింగ్‌లో డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

..12లో



కోరుట్ల కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, పక్కన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

జగిత్యాల అర్బన్: జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కు పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న వార్డు ప్రజలు



# ఆశీర్వదించండి.. ఆదర్శంగా తీర్చిదిద్దుత

..12లో

- జగిత్యాలను ఇప్పటికే రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసిన
- జగిత్యాల నుంచి చల్‌గల్ దాకా జాతీయ రహదారికి రూ.18.50కోట్లు తెచ్చిన
- వైద్యుడిగా వేలాది మందికి కంటి ఆపరేషన్లు చేశా
- జగిత్యాల అభ్యర్థి డా. సంజయ్‌కుమార్
- జిల్లా కేంద్రంలో తీన్‌ఖనీ వద్ద కార్నర్ మీటింగ్

# కాంగ్రెస్ వస్తే కటిక చీకట్లే

- తెలంగాణ అంధకారమైతది
- కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష
- కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టోను వివరించాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- రాష్ట్రంలో బీజేపీని ప్రజలు నమ్మరు: ఎమ్మెల్యే రవిశంకర్
- కొడిమ్యాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం

వివరాలు 12లో..



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి వినోద్‌కుమార్